TO :


యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018 - 2020

RNI APTEL / 2006 / 17980 Website : christavanaadu.weebly.com

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


సంపుటి :13 Vol | సంచిక : 5 No | 2018 అక్టోబర్ 16-31 October | పేజీలు : 8 Pages | వెల : ₹ 5 Rs

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040

● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513


(గత సంచిక తరువాయి) ఆదేశములో కొందరు గొర్రెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా.... దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు. ★ పై లేఖనం ఆయనను క్రీస్తుగా అనగా అభిషిక్తునిగా తెలియజేస్తుంది. ఆయన పుట్టిన తోడనే అభిషేకించ బడినవారు. దేవుని కార్యాలు సంపూర్ణంగా నెరవేర్చుటకు దేవునిచే అభిషేకించబడి దైవ కుమారునిగా ఈ లోకానికి వచ్చినారన్న సత్యాన్ని తెలియజేస్తుంది ఆ వాక్యం. ఈ విషయం లూకా సువార్త రెండవ అధ్యాయం 8 మరియు 11 వచనాల్లో చూస్తాం. దేవుని 'ముద్దుబిడ్డ'ను గూర్చి పరలోక సైన్యము...

**సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనందరికి భూమిమీద సమాధానమును కలుగు గాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను. ★**

దేవుని దూతతో సహా పరలోక సైన్యమంతయు లోకానికి పై వాక్య భావాన్ని సంతోషంతో తెలియజేసారు. ఆయనవల్లే ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగుతుందని ప్రకటించబడింది. 2లో



**శ్లోకాన్ని చదవడం కంటే లోకాన్ని చదవడం ఎంతో మేలు**

**- గరికపాటి నరసింహారావు**



**దేవుడిచ్చిన దాంతో సుఖిస్తున్నావా? లేక స్తుతిస్తున్నావా?**

**- డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్,** విశాఖ జిల్లా.



**పెట్టేవాడి చేతిని పరమాత్ముడు ఎప్పుడూ వదలడంటారు!**

**- చలపతిరావు**

'ఓనమాలు' చిత్రంలో

కర్ణాటక

## హుబ్లీ పాస్టర్స్ & ఇవాంజిలిస్ట్స్ ఫెలోషిప్ కూడిక



**హుబ్లీ, కర్ణాటక :** రెవ.డా.పి.డానియేల్ ఛైర్‌పర్సన్‌గా స్థానిక ఎం.ఎం.చర్చిలో హుబ్లీ పాస్టర్స్ & ఇవాంజిలిస్ట్స్ ఫెలోషిప్ కూడిక జరిగింది. ప్రతి నెలా జరిగే కూడికల్లో సేవలో లోటుపాట్లను సరిచేసుకుంటూ, సేవ మరింత విస్తరించేట్లు ప్రణాళికలు వేసుకుంటూ ముందుకు సాగుతారు. ఈ కూడికకు స్వాగత వచనాలు పలుకడమేగాక హోస్ట్‌గాను వ్యవహరించారు స్థానిక కాపరి రెవ.ఓబుల రావు. కార్యక్రమంలో ప్రార్థన పాస్టర్ బి.తిమోతి, సాంగ్స్ రెవ.మహేష్ & మాత్యూ, బైబిల్ రీడింగ్ పాస్టర్ షాలేము రాజు, ఆ తరువాతి ప్రార్థన టి.సొలొమోన్ చేయగా రెవ.సుధాకర్ రావు వాక్యమందించారు. రెవ.డా.పి.డానియేల్ ఫెలోషిప్ పరిచర్యల గురించి వివరించారు. వందన సమర్పణ రెవ.ఓబులరావు చేసారు. రాబోవు రోజుల్లో సేవ మరింత విస్తరించేట్లు కొన్ని కార్యక్రమాలను వారు నిర్దేశించుకున్నారని, అవి సఫలమయ్యేట్లు అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతామని వారు 'క్రైస్తవనాడు'కు తెలిపారు.

**● క్రైస్తవ నాయకులు, పాస్టర్లకు ఆలీవర్ రాయి దూరం?!**

**● ఆలీవర్ రాయిపై క్రైస్తవుల్లో భిన్నాభిప్రాయాలు?**

**● అందర్నీ కలుపుకుపోయేందుకు ఆలీవర్ చేసే ప్రయత్నం?**

**● వచ్చే ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేస్తానంటున్న ఆలీవర్ రాయి క్రైస్తవుల ఓట్లను పొందకుండా గెలవగలరా?**



**ఇత్యాది ప్రశ్నలెన్నో ఆయన పోటీ చేస్తానంటున్న నియోజకవర్గమైన అటు భీమిలీలోనూ ఇటు విశాఖలోనూ ప్రస్తుతం అనేక చర్చలకు తావిస్తున్నాయి. ఏం జరగనుందో, దీనిపై ఎవరి స్పందన ఎలా ఉంటుందో, తద్వారా జరిగే పరిణామాలెలా ఉండబోతున్నాయో వేచి చూడాల్సిందేనన్న చర్చలు ఊపందుకుంటున్నాయి. దీనిపై ఆలీవర్ రాయి స్పందనకోసం ఎదురుచూసేవారూ ఉన్నారని తెలుస్తోంది.**

## దైవారాధన.. సినిమాల్లా తెరపై?!

● సినీ ప్రేక్షకుల్లా మారిన వీక్షకులు. కాదు కాదు.. విశ్వాసులు?!

● ఇదిలానే సాగితే.. అలా తెరలపై కన్పడే బోధకులకే నష్టం?!

**తెలుగురాష్ట్రాల్లో ఈమధ్య దేవున్ని ఆరాధించే విధానంలో అనూహ్య మార్పులు కనబడుతున్నాయి. ఆ సంగతి ఈరోజు మేము ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందువల్ల జరగబోవు పరిణామాలు సంఘానికి కీడు చేయకమానవని పలువురు చెబుతున్నారు. ఆ యా సంగతులను వివరిస్తూ లేఖనానుసారంగా సాగే ఆర్టికల్ రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో పాఠకులు చదువగలరు. సత్యాసత్యాలు తెలుసుకొని దేవున్ని ఆరాధించాలని అనేకుల కోరిక ఆ ఆర్టికల్ ద్వారా తేటతెల్లం కాగలదు. అందు మీకే అనుమానాలున్నా తప్పనిసరిగా ఆ యా సంగతులను మాకు లేఖనానుసారంగా వ్రాసి పంపగలరు - బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.**


రండి! మాతో కలసిపాడండి!! ప్రభువును స్తుతించండి!!!

Come! Join us to Sing!! Worship The Lord!!!

**REVIVAL MUSIC FEST-2018**

NOVEMBER 14 / 6P.M

నవంబరు 14 / 6 గం॥లకు



**ఉజ్జీవ సంగీత పండుగ-2018**

క్రైస్ట్ కమ్స్ కన్వెన్షన్ గ్రౌండ్, మలకపల్లి

బిక్కవోలు సామ్యూల్, టిన్ను, రత్నకుమార్, గెడ్డం మధు, శ్రీమతి జీవనజ్యోతి మరియు ప్రముఖ వర్థమాన గాయనీ గాయకులు పాల్గొనెదరు.

ప్రత్యేక ఆకర్షణ : షుజల్స్ – సోలో ఇన్‌స్ట్రుమెంట్స్, టకీలా

ముఖ్య అతిథులు : శ్రీ ఆర్. సత్యానందం గారు, D.S.P., రాజమండ్రి

శ్రీ జి.ఎ.వికె. జ్యోతిర్మయి గారు, M.D.O., తాళ్ళపూడి

శ్రీ & శ్రీమతి కాసాని అనంతలక్ష్మి చిట్టిబాబు గారు, M.P.P., తాళ్ళపూడి

శ్రీమతి తానేటి వనిత గారు, Ex. M.L.A., కొవ్వూరు

ప్రత్యేక ఆహ్వానితులు : తాళ్ళపూడి మండల పాస్టర్స్ అసోసియేషన్, కొవ్వూరు మండల పాస్టర్స్ అసోసియేషన్

సంగీత సహకారం : గాస్పెల్ ఏంజెల్స్ మ్యూజిక్ అసోసియేషన్ (GAMA)

అందరికీ ఆహ్వానము

వివరములకు

షాలేం-9014934012, రవి-9533677014, పృథ్వీ స్టీఫెన్-8699284242, కుటుంబరావు-9703099609, శ్యామ్ ప్రసాద్-9014981374, మరపట్ల ప్రవీణ్-9949811442, రాజబాబు-9704270484, టి. రాజు-9394835079

ఆహ్వానించువారు

పాస్టర్. జోసఫ్-986613041, పాస్టర్. సామ్యూల్ - 9493308161

క్రైస్ట్ కమ్స్ టెంపుల్ సంఘ సభ్యులు, యూత్ సభ్యులు


**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★**

# ముద్దుబిడ్డ

(మొదటిపేజీ తరువాయి) ఆనాడు అటువంటి వాగ్దానం పొంది నేడు ఆయన వారుగా పిలువబడుతున్న క్రైస్తవులెందరో భూమిపై సమాధానంతో జీవిస్తున్నారు. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చియు ఆయన వలన మనుష్యులకు కలుగు 'రక్షణ' గూర్చియు ప్రకటిస్తున్నారు. ఆయనను నమ్మి అనుసరించువారికి సమాధానమును వస్తుందంటే కారణం ఆయన సమాధాన కర్తయగు అధిపతి. ఈ విషయాన్ని యేసు పుట్టుకకు సుమారు 750 సం॥లకు పూర్వమే దేవుని ప్రవక్తయైన యెషయా ద్వారా లోకానికి దేవుడు తెలియజేసారు. పుట్టిన తర్వాత తన దూతనంపి లోకానికి సమాధానము ఆయనే ఇవ్వగలరని ప్రత్యక్షపరిచిందీ దేవుడే. యేసు జన్మించిన ఎనిమిదవ రోజునే భూమిపై సమాధానం పొందిన తొలిమానవుడు సుమెయోను. ఆనాటినుండి మొదలైన సమాధానమిచ్చు ప్రక్రియ నేటివరకే కాదుగాని యుగాంతం వరకు అప్రతిహతంగా కొనసాగుతుందని క్రైస్తవులు నమ్ముతూ ప్రకటిస్తున్నారు.

**యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతిమంతుడును భక్తిపరుడునైయుండి ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను. అతడు 'ప్రభువుయొక్క క్రీస్తుని' చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను; ఆత్మవశుడై అతడు దేవాలయములోకి వచ్చెను... తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోకి తీసికొని వచ్చినప్పుడు అతడు తన చేతులలో ఆయనను ఎత్తికొని దేవుని స్తుతించుచు ఇట్లనెను - నాథా యిప్పుడు నీ మాట చొప్పున 'సమాధానముతో' నీ దాసుని పోనిచ్చుచున్నావు.** ★

శిశువైన యేసు లోకాన అవతరించుటకు గల కారణం సుమెయోనను ఆ మనుష్యునిచే దేవుడు బయల్పరచాడు. ఆ కారణమేమిటో కూడా చూద్దాం.

**అన్యజనులకు నిన్ను (దేవునిని) బయలుపరుచుటకు 'వెలుగుగాను' నీ ప్రజలైన ఇశ్రాయేలుకు 'మహిమగాను' నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ రక్షణ నేను కన్నులార చూచితిని.** ★

ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో ఆనాడు వ్రాయబడిన ఆ లేఖనం ఎంతగా నెరవేరిందో నేడు 'మనకన్నులకు' సుస్పష్టంగా కనబడుతుంది. లేఖనం ప్రకారం నేడు ఎందరో దుర్మార్గులు, ఫ్యాక్షనిస్టులు, హంతకులు, మరనేక రకాల నేరగాళ్లే గాక కష్టాలు, కన్నీళ్ళతో బ్రతికిన వాళ్లెందరో ప్రభువైన యేసుక్రీస్తుని నమ్మి, ఆయన మార్గాన్ని అనుసరిస్తూ లోకాన శాంతికాముకులుగాను, ఆయనిచ్చు సమాధానంతోను జీవిస్తున్నట్లు కనబడనిదెవ్వరికి? ఆలోచించండి!

మానవ మనసుల్ని అత్యధికంగా ప్రభావితం చేసి తనవైపు మరల్చుకొన్న మహావ్యక్తి.. దేవుని శక్తి యేసుక్రీస్తు. ఈ విషయాన్నే క్రైస్తవులు లోకానికి సువార్తగా తెలియజేస్తుంటారు.

ఆ రక్షణ సువార్త విన్నవారనేకులు క్రీస్తువారుగా మారుతున్నారు. తమ బ్రతుకులను చక్కదిద్దుకొనుటకు తమ హృదయాలను క్రీస్తుకు అంకితం చేస్తున్నారు. తమ మనస్సులను మార్చి సంతోష సమాధానాలను అనుగ్రహించిన యేసుక్రీస్తును ఆనందంతో మరి ఘనంగా ప్రకటిస్తున్నారు. అనేకులను ఆలోచింపజేస్తున్నారు.

దేవుని 'ముద్దుబిడ్డ'గా జన్మించిన యేసుని అప్పటి దినాల్లోనే దేవుడు మరనేక రకాలుగా ఘనపరిచి లోకం తెలుసుకొనుటకు వ్రాయించి ఉంచారు. ఆ రచనలే నేడు పరిశుద్ధ గ్రంథం రూపాన ప్రతి క్రైస్తవుని దగ్గర కనబడుతున్నాయి. యేసు జన్మించిన దేశానికి తూర్పుదేశాన ఉన్న జ్ఞానులు ఆయన గుర్తెరిగి, ఆయనను చూచుటకు వచ్చారని వ్రాయబడింది. వారు ఈ లోకపు జ్ఞానులు. యేసుక్రీస్తు దేవుని జ్ఞానమై యున్నారు. వారు ఈ లోకపు జ్ఞానులు కాబట్టే... యూదుల రాజు పుట్టాడని గ్రహించి యెరూషలేముకు వచ్చి...

**యూదులరాజుగా పుట్టినవాడెక్కడున్నాడు? తూర్పు దిక్కున మేము 'ఆయన నక్షత్రము చూచి' ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి.** ★

ప్రియులారా జ్ఞానులు నక్షత్ర రాశులను అంచనా అయితే వేయగలిగారు గాని ఆయన ఎక్కడ పుట్టారో, ఎప్పుడు పుడతారోయని కచ్చితంగా తెలుసుకోలేకపోయారు. రాజుగా పుడ్తాడని మాత్రం గుర్తించగలిగారు. రాజు ఎవరైనా రాజమహల్లోనే పుడ్తారనే అమాయకపు ఆలోచనతో రాజు వద్దకు వెళ్లి అడిగారు. ఈ లోకజ్ఞానులు దేవుని సృష్టియైన నక్షత్రం సంగతి వివేచించగలిగారే గానీ సృష్టికర్తయైన దేవుని సంగతి వివేచించుటలో విఫలమైపోయినట్లు లేఖనాలు చెప్తున్నాయి. నిజమే కదా నేడు కూడా లోకాన ఆలాగుననే జరుగుతోంది. తుపాను హెచ్చరికలు, సునామీ హెచ్చరికలు, భూకంప సూచనలు, అగ్నిపర్వతాలు ఎగజిమ్ముటను వివేచిస్తూ జాగ్రత్తలు ప్రకటించుట చూస్తున్నాం. భవిష్యత్తు చెబుతామంటూ ఏవేవో చెప్పుకుంటూ తమ పబ్బం గడుపుకొనేవారిని మనమెరుగుదుము. సృష్టికి మూలమైన సృష్టికర్తను గూర్చి అత్యధికులు ఆలోచించినట్లు కనబడలేదన్నది సత్యదూరం కాదు. ఇటువంటి విషయాల్లో అనేకులు రాబోవు వాటిని ఎరుగుటకే అధికంగా ఆలోచిస్తారే గాని మూలాన్ని కచ్చితంగా అంచనా వేయకపోవుట నేడు మనం చూస్తున్నాం. ఆనాటి జ్ఞానులు కూడా రాజు పుట్టాడని నక్షత్రాన్ని బట్టి లెక్కలు గట్టారు. రాజులెవరైనా రాజమందిరాల్లోనే పుడ్తారనే అతి సామాన్యమైన ఆలోచనతో వెళ్లి రాజునడిగారు. యేసుపుట్టిన తరువాత జ్ఞానులు వచ్చి రాజునడిగిన వెంటనే రాజుతో పాటు యెరూషలేము వాసులందరును కలవరపడినట్లు లేఖనాల్లో చూస్తాం. రాజైన హేరోదు ప్రధాన యాజకులను, శాస్త్రులను పిలిచి క్రీస్తు అనబడిన యేసు ఎక్కడ పుట్టునని అడిగెను. ఆలాగునే జ్ఞానులను పిలిచి నక్షత్రం వారికి కనబడిన సమయం ఖచ్చితంగా తెలిసికొనెను. రాజైన హేరోదు తన రాజ్యాధికారం పోతుందేమోనని భయపడినట్లు మనం గ్రహించవచ్చు. ఎందుకంటే పుట్టిన శిశువు యూదుల రాజుగా పిలువబడ్డారు. యేసు పుట్టుకను గూర్చి ఇలా మనం ఆలోచిస్తున్న కొలదీ అనేక సంగతులు తెలుస్తుంటాయి. అందుకు దైవ జ్ఞానం గల పరిశుద్ధ గ్రంథంను నిత్యము పరిశోధించాలి.. ధ్యానించాలి. అట్టివారిని దేవుడు మహిమ పరుస్తు ఘనపరుస్తారు. అట్టి ఘనతకు పాత్రులవలంటే నిత్యం పరిశుద్ధ గ్రంథం చదివి గ్రహించుట తప్పనిసరి. మహా ఘనుడైన దేవుని సమస్థలోకంలోనున్న అందరికి సులువుగా తెలియజేయుటే పరిశుద్ధ గ్రంథం ఘనత. పరిశుద్ధ గ్రంథంను చదువుట చదువకపోవుట మీ ఇష్టం. ఇంకను కొన్ని సంగతులు చూస్తూ సాగుదాం. దేవుని 'ముద్దుబిడ్డ' 'పశువులపాక'లో పుట్టినట్లు అత్యధికులు నేటివరకు బోధిస్తూనే ఉన్నారు. లేఖనాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఆయన 'పశువుల పాక'లోపుట్టినట్లు కనబడదు. సత్రములో వారికి చోటులేనందున 'పశువులతొట్టె'లో యేసును పరుండబెట్టినట్లు వ్రాయబడింది. యేసు తల్లిదండ్రులు యెరూషలేముకు వచ్చినపుడు ఆమె ప్రసవదినాలు నిండినాయి అని వ్రాయబడింది. తొలిచూలు 'కుమారుని కని' అని వ్రాయబడింది. యెరూషలేములో మాత్రం కన్నారని గ్రహించవచ్చు. ఏదైనా కొత్త ఊరికి వెళ్లినవారు సత్రంలో (లాడ్జిలో) దిగుట కద్దు. ఆనాటి సత్రాలు మనుష్యులకేగాక వారి వాహనాలైన పశువులకు కూడా చోటుండునట్లు నిర్మించబడేవని లేఖనాన్ని బట్టి గ్రహించాలి. ఆ విధంగా పశువులకు ఏర్పాటు చేయబడ్డ దగ్గర బిడ్డను పరుండబెట్టినట్లు లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి.

అందువల్ల మన ప్రభువైన యేసుక్రీస్తు 'పశువులపాక'లో పుట్టలేదని, పరుండబెట్టుటకు పశువుల తొట్టెను యేసు తల్లిదండ్రులు వాడుకొన్నారని గ్రహించుట అవశ్యం. ఆ తరువాత కొన్నాళ్లకు జ్ఞానులు శిశువును వెదకుతూ నక్షత్ర సహాయంతో ఇంటిలోనికి వచ్చి ప్రభువును ఘనపరిచినట్లు చూడగలం. వారర్పించిన కానుకలు చూస్తే 'బంగారము' గొప్పదనానికి రాజరికానికి గుర్తు. 'సాంబ్రాణి' ఆయన యాజకత్వానికి గుర్తు. 'బోళము' సర్వలోకుల పాప పరిహారానికై ఆయన చేయబోవు శిలువ మరణానికి, శ్రమలకు సాదృశ్యంగా కనబడుతుంది. పరలోకపు తండ్రియైన దేవుని ప్రణాళిక ఎంత కచ్చితత్వంతో ఉందో లేఖనాలను గ్రహిస్తుంటే తెలుస్తుంది. వివేచిస్తే అవి మన కన్నులకు ఆశ్చర్యం కలిగిస్తాయి. దేవుడు తన ప్రియ కుమారుని లోకానికి పంపుటలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారో చూస్తేనే ఆశ్చర్యం అనిపిస్తుంది.

ప్రియులారా! దేవుడు యేసుని ఎలా లోకానికి పంపారో ఆలాగుననే మనల్ని కూడా అనేక జాగ్రత్తలతో లోకానికి పంపారని, పుట్టబోవు మన తరువాత తరంవారందరిని పంపుతున్నారని గ్రహించుకుందాం. ఎందుకంటే 'సర్వలోకం'లో గల వారందరును ఆయనకు 'ముద్దుబిడ్డలే' సుమా! ఆయనకు ఏ పక్షపాతము లేదని లేఖనం సాక్ష్యమిస్తుంది.

రాజైన హేరోదు 'ముద్దుబిడ్డ'యైన యేసును చంపించవలెనని వెదకుతున్న కారణాన దేవుడు తన దూతచే తల్లిదండ్రులతో సహా యేసును ఐగుప్తునకు పంపి రక్షించెనని చదువుతున్నాం. జ్ఞానులు చెప్పినట్లు హేరోదు రాజుకు యేసు కనబడకపోయినందువల్ల రెండు సంవత్సరములకు లోపు పిల్లలెందర్నో చంపించాడు. యేసు అక్కడ లేకపోవుట దేవుని సంకల్పం. ప్రభువైన యేసుక్రీస్తు దేవుని సంరక్షణలో ఉంటూ ఆయన 'ముద్దుబిడ్డ'గా జీవించి బాల్యం నుండి యవ్వనం వరకు తన తండ్రియు, మన తండ్రియునైన పరలోకపు దేవుని ప్రతీ సంకల్పాన్ని మానవుల పట్ల సంపూర్ణంగా నెరవేర్చినట్లు గ్రహిస్తున్నాం. అందువలనే ఆయన లోకంలో అందరికంటే ఉన్నతుడై నేడు లోకాన అందరిచే శకపురుషునిగా గుర్తించబడుటయే గాక అత్యధికులచే పూజింపబడుతున్నారు.

మనం, మన పిల్లలు ఆ విధంగానే దైవచిత్తానుసారంగా లేఖనాలను ఘనపరుస్తూ జీవిస్తే మన కుటుంబాలు ఆశీర్వదింపబడతాయనుటలో ఎటువంటి సందేహము ఉండరాదు. ఎందుకంటే ఇదే వివరణ మొదటిలో లూకా సువార్త 2:32లో వ్రాయబడినట్లు పరలోకపు తండ్రిని బయల్పరచుటకు యేసుక్రీస్తు వచ్చారు. దేవుని గూర్చి అంతవరకు ఉన్న లోకస్తుల ఆలోచనకు భిన్నంగా బయల్పరచారు. ఆద్వితీయ దేవుని గూర్చి అయన 'ముద్దుబిడ్డ'గా, అద్వితీయ కుమారునిగా వచ్చిన మన ప్రభువైన యేసు బయల్పరచినట్లు వేరెవ్వరు దేవుని లోకానికి బయల్పరచకపోవుట విశేషం. ఇందును గూర్చి ఒక లేఖనం అనాడే వ్రాయబడింది.

**సత్యవంతుడైన వానిని (దేవునిని) ఎరుగవలెనని దేవుని కుమారుడు (యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమను గ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము.** ★

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

**"సేవకులంటే - ఒక సమూహాన్ని నడిపిస్తున్న నాయకులు. మరొక సమూహాన్ని దేవుని యొద్దకు నడిపే కర్తలు"** అంటూ పాస్టర్ ఎ.రాజ్‌కుమార్ విశాఖలో ఓ పాస్టర్స్ ఫెలోషిప్‌లో మాట్లాడుతూ అనేక చట్ట సంబంధ విషయాలనూ సేవకులకు తెలిపారు. వారు అడ్వకేట్‌గానూ సేవలందిస్తున్నారు. నాటి ప్రసంగంలో వారు చేసిన సూచనలు ప్రస్తుత పరిస్థితుల్లో క్రైస్తవ సేవా పరిచర్యలకు ఎంతో ఉపకరిస్తాయని సేవకులు నాడు భావించారు. ఆ వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందించగలం. చట్టప్రకారం సేవ జరిగించేందుకు అవసరమైన సంగతులను 'క్రైస్తవనాడు' అందిస్తూనే ఉంటుంది. కాబట్టి 'క్రైస్తవనాడు' పేపర్లను మిస్సవకుండా చదవాలని పాఠకులను ఈ సందర్భానా కోరుతున్నాం **– ఎడిటర్.**

**'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● facebook: christavanaadu
● Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 ● Br Y L Raviraju : 9985656511
● Br Y Dhana Raju : 9866113513

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.


**TELANGANA :** CHRISTAVANAADU C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

## సత్యవాక్య పోరాటంలో... 13వ సంవత్సరం.

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# దేవుని వాక్యం కోసం పోరాటం..!



**క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు 'వారందరు' హింస పొందుదురు. అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తాము మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు. ★**

క్రీసుయేసునందు సద్భక్తి ఉన్నవారి బ్రదుకులెలా ఉంటాయోనన్నది పై వాక్యం కచ్చితంగా తెలిపింది. మోసగల్ల బోధల్లో ఏమేమి చెబుతారో, ఎలా మభ్యపెడతారో నేడు నేను మీకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. క్రైస్తవ టివి చానళ్లు చూసినా, బహిరంగ సభలకెళ్లినా విశ్వాసుల్ని బురిడీ కొట్టించే మాటల గారడీలు ..విన్పిస్తాయి.. కన్పిస్తాయి. హింస పొందడం నేరమన్నట్లు చెబుతారు. శోధన సహించువాడు ధన్యుడంటుంది లేఖనం. మీకు శోధనలే రావు అంటారు మాటల మాంత్రికులు. వీళ్ల బోధలే నిజాలైతే యేసు, ఆయన శిష్యులు వీరనుకునే ఆశీర్వాదాల్ని పొందని శాపగ్రస్తులా? ఆలోచించాలి! ప్రతి వారికి ఈ లోకాన హాయిగా బ్రతికేయాలనే ఉంటుందన్నది ఎవరు కాదనగలరు. దాన్నే డబ్బు చేసుకునేందుకు క్రైస్తవ బోధకులూ వాడుకొనుట హేయమైన సంగతి. కలిగియున్న వాటితోనే సంతృప్తిగా బ్రతకడమెలాగో నేర్పాల్సిన బోధకులు – విశ్వాసుల్ని ఆశల పల్లకీల్లో ఊరేగిస్తూ, ఊహల్లో విహరింపజేయుట మోసకరం. మోసగాళ్లు అంతకంతకు చెడిపోతారంటుంది వాక్యం. ఇలా అనేక సంగతుల మధ్య వాక్యాన్ని సరిగా విభజించి చదివి గ్రహింపని వారందరూ మోసపోతున్నారని ప్రతి ప్రాంతంలోను వింటున్నాం. ఎవరూ మోసపోరాదన్న ఓ సదాశయంతోనే 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ అట్టి మోసగాళ్ల దుర్బోధలపై పోరాటం చేస్తూనే ఉంది. చేస్తూనే ఉంటుంది. అందుకు మాకున్న బలం దేవుని వాక్యమే.

**పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను. ★**

తన బోధపై మోసగాళ్లు దండెత్తి, తమకనుకూలంగా దాన్ని మలచుకొని అనేకులను మోసగిస్తారని ఎరిగిన దేవుడు బోధకోసం పోరాడాల్సి ఉంటుందని పై వాక్యాన్ని నాడే వ్రాయించారు. నేటికీ అదే జరుగుతుంది.. జరుగుతూనే ఉంటుంది. అందుకే ప్రభువు – **'సమస్త జనులను శిష్యులుగా చేయుడి'** అన్నారు. సమస్త జనులు శిష్యులైతే ఇక మిగిలిందెవరు? విశ్వాసులకు చోటెక్కడ? ఆలోచించాలి! శిష్యుల్నే ఎందుకు కోరుకున్నారు. తమ గురువైన యేసు చెప్పిన బోధకోసం పోరాడాలంటే వారు శిష్యులే అయ్యుండాలి కాబట్టి. లేకుంటే ఎలా పోరాడగలరు? 'క్రైస్తవనాడు' పాఠకులందరు యేసుక్రీస్తుకు శిష్యులుగా మారాలన్నదే మా బలమైన కోరిక. అప్పుడే దేవుని వాక్యం కోసం మరింత ఉధృతంగా పోరాటం చేయగలం. దుర్బోధకుల ఆట కట్టించగలం. దేవుని చిత్తాన్ని ఈ లోకాన నేరవేర్చగలం. ఆ నెరవేర్పులో మనకు అన్ని విధాలా సహకరిస్తున్న 'తండ్రీకుమారులైన' దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక**

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## దేవుని దీర్ఘశాంతం.. ఎంతవరకుంటుంది?

దేవుడు ఏ పనినైనా ఎంతో ఉన్నతంగా ఆలోచించి చేస్తారని పరిశుద్ధ గ్రంథంను బట్టి తెలుస్తుంది. రాబోవుతరం వారు ముందు తరాల వారి చెడుతనము చూచి చెడిపోతారేమోనని ఆ తరాల వారిని నోవాహు కాలంలో నాశనం చేశారని, తరువాత వచ్చిన వారును చెడిపోయినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. నోవహు దినములలో జలప్రళయం వచ్చిన తరువాత వారి కుటుంబం విస్తరించి దేశాలుగా విభజించబడింది.

**ఏలయనగా ఇతని దినములలో భూమి దేశాలుగా విభాగింపబడెను. ★**

దేశాలుగా విభజింపబడిన తరువాత వారు భూమ్యంతట వ్యాపించి స్థిరపడినట్లు, వారందరి భాష ఒకటిగా ఉన్నట్లు కూడా పరిశుద్ధ గ్రంథంలోనే చూస్తాం.

**జలప్రవాహము గతించిన తరువాత వీరిలో నుండి జనములు భూమి మీద వ్యాపించెను.**

**భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. ★**

దేవుడు భూమిని నిండించి విస్తరించి కొనుడని అంటే వారు మనం ఒక్కచోటనే ఉండి పెద్దగోపురం కట్టి అందులో ఉందామని దేవునికి వ్యతిరేకమైన పనిచేయడానికి పూనుకొన్నారు.

**మనము భూమియందంతట చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని మాటలాడుకొనగా ★**

వెంటనే దేవుడు వారిలో ఒకరి భాష ఒకరికి అర్థంకాకుండా తారుమారు చేశారని పరిశుద్ధ గ్రంథం స్పష్టంచేస్తుంది.

**దానికి బాబెలు (తారుమారు) అను పేరుపెట్టిరి. ఎందుకనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను. అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను. ★**

అప్పటి కాలంలోగల ప్రజలను దేవుడు చెదరగొట్టి వివిధ ప్రాంతాలకు పంపించి, వారికి వెన్నంటే ఉండి ఏవేవికావాలో సమకూరుస్తూనేవున్నారు. వారి నుండి వచ్చినవాడే అబ్రాహాము. దేవుడు తనకొరకు ఒక జనాంగం ఏర్పరచుకొని వారి ద్వారా దేవుని గురించి తెలియని వారికి తెలియజేయాలని అనుకున్నారు. దానికి మూలపురుషునిగా అబ్రాహామును ఏర్పరచుకొని, ఆయనకు వృద్ధాప్యంలో ఒక కుమారుని (ఇస్సాకు) దయచేసి, ఇస్సాకు రెండవ కుమారుడైన యాకోబు (ఇశ్రాయేలు)కు 12మంది కుమారులను 12 గోత్రాలుగా చేసి, దేవుని గురించి తనకొక జనాంగంగా ఏర్పరచుకొన్నారు. వారు కూడా దేవున్ని సంతోషపెట్టలేకపోయారు. చివరకు బానిసరికంలోకి వెళ్లిపోయారు. 430 సంవత్సరాలు ఐగుప్తీయులకు బానిసలుగా ఉండిపోయారు. వారు బానిసలయిన తరువాత దేవునికి మొర్రపెట్టడం మొదలుపెట్టారు. దేవుడు ప్రేమ చూపేవారు గనుక బానిసలుగావున్నవారిని విడిపించాలని అనుకున్నారు. దానికి దేవుడు ఒక వ్యక్తిని అనగా మోషేను ఏర్పరచుకొని, పుట్టినప్పుడే ఎన్నో అడ్డంకులు వచ్చినా విడిపించి, ఐగుప్తీయుల రాజు దగ్గరే అతని పెంచి పెద్దచేసారు. ఆ రాజు దగ్గర్నుంచే తన వారిని విడిపించి బయటకు తీసుకుని వచ్చేందుకు మోషేను దేవుడెలా వాడుకున్నది తెలిసిందే.

ఇంత చేసిన దేవుడ్ని వారు నడిచిన దారుల్లో అపహసించినట్లు, హేళన చేసినట్లు, సణుగుకొన్నట్లు పరిశుద్ధ గ్రంథంలో చూస్తాం. అయినావారికి ఏమి కావాలో దేవడు వారికవి ఇస్తూనేవున్నారు. చివరకు వారిని దేవుడు అరణ్యంలో నాశనం చేసి కొంతమందినే 'కానాను' అనే ఊరికి తీసుకెళ్లినట్లు చూస్తాం. ప్రారంభంలో దేవునికి వారిమీదవున్న ప్రేమ చివరివరకు లేకపోవుటకు, దేవునికి వారిపైకోపం వచ్చుటకు కారణం వారే! దేవునికికూడా దీర్ఘశాంతం కొంతవరకే! మన విషయంలో కూడా అంతే!

మన ప్రారంభంలో కూడా దేవుడు మన మీద ఎంతో ప్రేమను చూపించి ఏది కావాలంటే అది ఇస్తుంటారు. ఆ ప్రేమను చివరివరకు మనం చేయు పనులను బట్టికాపాడుకోగలిగితే నిత్యరాజ్యం తప్పకుండా మనకు ఇస్తారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రుల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.

మూఢ బోధలు మానాలి..!

# పరిశుద్ధ స్థలం.. ప్రవేశార్హత?!

- బిషప్ ఎం.ఎ.పాల్



● చెప్పులు వీడాలి అంటారు!

- 'చెప్పులు' విడుచుట అవసరమా? లేక 'చెడుతనం' విడుచుట అవసరమా? ఆలోచించాలి!

● అంగీలు.. అందెన్నో రకాలు. అవి వేసుకునే ప్రవేశించాలా?

- మనుష్యులు కల్పించిన పద్దతులు, డ్రెస్‌కోడ్‌లతో పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుట వల్ల జరిగేది ఏదీ లేదు. 'మీరు మీ పారంపర్యాచారాము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు (మత్త.15:6)' అవన్నీ అనవసర భ్రమల్లోకి మనల్ని తీసుకెళ్తాయి. దేవుని చూడాలంటే 'హృదయశుద్ధి' ఉండాల్సిందే 'హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8)' అని యేసు చెప్పారు. ఇది లేనినాడు మనమేమి చేసినా అవన్నీ వృధాయే.. వేషధారణే కాగలదు.

## ఇంతకూ పరిశుద్ధ స్థలమేది? ఎక్కడుంటుంది?

దేవుడు పాత నిబంధన కాలంలో రాయించినవెన్నో నూతన నిబంధన కాలంలో ఉన్న మనకు ప్రామాణికం కావన్నది గమనార్హం. నూతన నిబంధన అంతా రక్షణానుభవముగల ప్రతీవ్యక్తి దేవునికి ఆలయమే అని బోధిస్తుంది. ఓ రకంగా అది హెచ్చరిక. అనగా దేవుడు నీలో నాలో నివశిస్తున్నాడు కాబట్టి మనమెలా జీవించాలో ప్రతిక్షణం వాక్యం మనకు గుర్తుచేస్తుంటుంది. అలా ఉండకపోతే దేవునికి నివాసస్థలముగా మన దేహాలు ఉండుట అసాధ్యం. మనం ఏమాత్రం అపవిత్రతకు తావిస్తున్నా దేవునికి దూరంగా జరుగుతున్నామన్నది నిరంతరం గుర్తుంచుకొని జీవించాలి. దేవుని వాక్యాన్ని నింపుకొనుట ద్వారా అతి పరిశుద్ధ స్థలముగా అనగా దేవుని నివాస స్థలముగా మన హృదయాలు రూపాంతరం చెందుతున్నాయి. మనల్ని అలాంటి స్థితికి చేర్చేది కేవలం మన ప్రభువైన యేసుక్రీస్తు కృపే. పరిశుద్ధాత్మునితో అన్యోన్య సహవాసమే.

**'నేను పరిశుద్ధుడునై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి (1పేతురు 1:14)'** అన్న దేవుని మాట ఓ రకంగా హెచ్చరికకూడాను. అది అతి శ్రేస్థమైన అనుభవములోనికి మనల్ని నడిపిస్తుంది. ఎందుకంటే **'పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ12:14)'** కాబట్టి. యేసు తన రక్తంద్వారా పరిశుద్ధుల్ని చేసి ఇప్పుడు మనల్ని ఇలా పిలుస్తున్నారు. **'పరలోకసంబంధమైన పిలుపులో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా (హెబ్రీ3:1)'** అని పిలచి సర్వలోకానికి సువార్త చేసే పనిని మనకు అప్పగించారు. ఆ పిలుపును బట్టియే మనం ముందుగా వాక్యం ద్వారా పరిశుద్ధులము గావించబడుతున్నాము. వాక్యమైన యేసు మనల్ని నిరంతరం నడుపుతూ, సంరక్షిస్తూ, క్షేమాభివృద్ధి కలిగిస్తున్నారన్నది ఎల్లప్పుడు మనము గుర్తుంచుకోవాలి. అందుకై కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూనే ఉండాలి. దేవుడు మనకు కలిగిస్తున్న క్షేమాభివృద్ధిని లోకానికి సాక్ష్యంగా కనబరచాలి. దేవుడు మన నుంచి కోరేది అదే. అలా జీవిస్తున్న వారందరి హృదయాలు దేవుని వాక్యంతో నిండుతూ పరిశుద్ధత నుండి అతి పరిశుద్ధతను సంతరించుకుంటాయి. అట్టి పరిశుద్ధ స్థలాల్లోనే దేవుడు తన నివాసము ఏర్పరచుకొంటారు. అలా ఏర్పరచుకోవాలంటే మన హృదయాలను దేవుని వాక్యంతో నింపుతూ క్షేమాభివృద్ధి నొందాలి.. తద్వారానే మన దేహాలను దేవాలయాలుగా పరిశుద్ధాత్ముడే మలుచుతాడు. అలా జీవించుటే మనకు మేలు కలిగిస్తుంది. అనేకుల్ని దేవుని యొద్దకు నడుపుతుంది. ఆ విధముగా అనేక ఆత్మలను రక్షణలోకి నడిపించే మహద్భాగ్యానికి నోచుకుంటాము. అపుడే మనందరము లోకంలో నడిచే దేవాలయాలుగా భాసిల్లగలం. దేవుడట్టి జీవనాన్ని సంపూర్ణంగా ప్రసాదిస్తూ మనందరికి క్షేమాభివృద్ధి కలిగించుగాక! ఈ దీవెన మనలో నెరవేరాలంటే - ప్రార్థనా జీవితము.. వాక్యధ్యానము.. వాక్యాచరణా జీవితము మనకు నిరంతర సాధనయైయుండాలి.

**పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించాల్సింది ఆయనా? లేక మనమా? పాత నిబంధనలో యాజకులే వెళ్లేవారు. క్రొత్త నిబంధనలో ఆయనే ప్రవేశిస్తున్నారు.**

దేవాలయపు తెర చిరుగుట వలన పరిశుద్ధ స్థలంలో ప్రవేశానికి అర్హత మనందరికీ కలిగింది. పరిశుద్ధ స్థల ప్రవేశానికి పాత నిబంధన వారికైతే పరిమితం. అనగా సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే. అదే క్రొత్తనిబంధనలోనున్న మనకైతే అపరిమితం. అనగా ప్రతిక్షణం.

<u>మన దేహం దేవుని ఆలయం :</u> మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. - 1 కొరింథి. 6:19,20

'ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము. కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. (ఎఫెసీ. 2:18,19)'

దేవుని ఇంటివారైన మనది ఏ డినామినేషన్? లేక ఏ సంఘమనే కట్టడం? ఆలోచించండి! అది డినామినేషన్‌కో, కులానికో సంబంధించినది కాదు.

'క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరుకూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు. (ఎఫెసీ. 2:20 - 22)'. ఈ వాక్యంలో చెప్పబడినట్లు దేవుని నివాసస్థలంగా మనం కట్టబడుతున్నందుకు దేవునికి స్తుతులు చెల్లిద్దాం.

పాత నిబంధనలోని అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశించుటకు దేవుడు నియమించిన వస్త్రధారణ ప్రధాన యాజకునికి మాత్రమే పరిమితమైనది. అదీ సం॥నకు ఒక్కసారి మాత్రమే. <u>పాతనిబంధన వారు యాజకులు మాత్రమే.</u>
<u>నూతన నిబంధనలో మనం రాజులైన యాజకసమూహం.</u>

### పి.జె.స్టీఫెన్‌పాల్ ఆధ్వర్యంలో

# ఆత్మీయులైన దైవజనులు మరియు విశ్వాసుల ఐక్య ఉపవాస ఉజ్జీవ మహాసభ

<u>విశాఖపట్నం :</u> స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ఆత్మీయులైన దైవజనులు మరియు విశ్వాసుల ఐక్య ఉపవాస ఉజ్జీవ మహాసభను పి.జె.స్టీఫెన్ పాల్ జరిపారు. స్థానిక నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. ప్రకటించిన వారిలో కొందరు సభకు హాజరయ్యారు. వారిలో బిషప్ ఎం.ఎ.పాల్, బిషప్ ఎం.మోహనరావు, రెవ.డా.సిహెచ్.అర్జునరావు, రెవ.విల్సన్ బాబు, రెవ.శామ్ మాత్యూస్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఐక్య ఉపవాస ఉజ్జీవ సభలు ప్రార్థనలు చేసారు. వాక్య వివరణలు ఇచ్చారు. సాయంత్రం ముగింపు వేళకు ముందు ఆహూతులందరికి పులిహోర పంపిణీ చేసారు. అదేరోజు రాత్రి కూడా సభను జరిపారు. ఈ సభపై విశాఖలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఆ యా వివరాలు నవంబరులో పాఠకులు చదువగలరు.






పి.జె.స్టీఫెన్ పాల్



బిషప్ ఎం.ఎ.పాల్



బిషప్ ఎం.మోహనరావు



రెవ.విల్సన్ బాబు



రెవ.అర్జునరావు



రెవ.డా.కె.శామ్ మాథ్యూస్



# విశ్వాసిదే అంతిమ విజయం



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

ఒక మామిడి పండులో ఎన్ని టెంకలున్నాయన్న ప్రశ్నకు ఎంత వెర్రివాడైనా జవాబివ్వగలడు. కాని ఒక టెంకలో ఎన్ని మామిడి పళ్లుంటాయన్న ప్రశ్నకు మాత్రం దేవుడొక్కడే జవాబివ్వగలడు. తోబుట్టవుల కుట్రకు బలై బానిస స్థాయికి, యజమానురాలి శోధనల కారణంగా ఖైదీ స్థాయికి దిగజారినా తన భక్తిని, సాక్ష్య జీవితాన్ని, దేవునియందలి అచంచల విశ్వాసాన్ని పోగొట్టుకోకుండా, పరాయి దేశమైన ఈజిప్టుకు ప్రధానమంత్రిగా నియమితుడయే అత్యున్నత స్థాయికి ఎదిగిన యోపేపుది సరిగ్గా అలాంటి జీవితమే! జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కన్నీళ్ళు, శోధనలు, కుట్రలు, అవమానాలు, వెక్కిరింతలు, ఆటంకాలు ఇవన్నీ తన పట్ల దేవునికున్న అత్యున్నతమైన సంకల్పాలకు దగ్గరగా తీసుకెళ్ళే సోపానాలేనన్నలోతైన ఆత్మీయ రహస్యాన్ని అతి చిన్న వయస్సులోనే ఆకళింపు చేసుకున్న నిజ విశ్వాసి యోసేపు. అన్నల కుట్ర కారణంగా పెంటకుప్ప మీద టెంకలాగా పడేయబడిన అతని జీవితాన్ని దేవుడు పనరుజ్జీవింపజేసి మహా వృక్షంగా తీర్చిదిద్ది ఈజిప్టు దేశానికే కాదు. చుట్టూ ఉన్న అనేక దేశాలకు, వాటి ప్రజలకు ఫలాన్ని, ఆశ్రయాన్ని కూడా ఇచ్చేలా ఆశీర్వదించాడు. ఏ అన్నలైతే కుట్ర చేశారో ఆ అన్నలే వచ్చి అతనికి సాష్టాంగ నమస్కారం చేసి తమను ఆదుకోమంటూ ప్రాధేయపడే పరిస్థితిని దేవుడు కల్పించాడు ( ఆది42:6).

కుట్రలు, శ్రమలు, అవమానాలు, వెక్కిరింతలు నిజవిశ్వాసిని కదిలించలేవు సరికదా అతన్ని మరింతగా దేవునిలో బలపర్చుతాయి. నిజానికి అవి సువర్ణంలాంటి మన విశ్వాసాన్ని కాల్చి పరీక్షించి నిగ్గుతేల్చే కొలిమిలాంటి పరిస్థితులే! కొలిమిలో కాల్చబడని బంగారం ఆభరణంగా ఎలా పనికిరాదో, శ్రమలను, ప్రతికూలతలను ఎదుర్కొని నిలబడలేని విశ్వాసం కూడా ప్రభువుకు మహిమ తీసుకురాలేదు. చీమలు క్రమశిక్షణ, పట్టుదల కలిగిన జీవులు. భూమిని లోతుకు తొలుచుకుంటూ పోయి తమ కోసం అవి పుట్టను తయారు చేసుకుంటే, విషసర్పాలు స్వార్థంతో వాటిని పారద్రోలి వాటిలో నివాసం ఏర్పాటు చేసుకొని ఇది నిర్మించింది చీమలు కాదు నేనేనంటాయి. కాని అవే చీమలు ఎదురుతిరిగితే కొండచిలువలు కూడా క్షణంలో తోకముడుస్తాయి.

విశ్వాసిలో నిద్రాణమై ఉన్న ప్రతిభను, చైతన్యాన్ని వెలికి తీసేందుకు ప్రభువు నిరంతరం శ్రమిస్తాడు. విశ్వాసి తన సాక్ష్య జీవితంతో, క్రమశిక్షణతో అందుకు దేవునికి సహకరించాలి. తన సమయం దగ్గరపడిందన్న ఆందోళనతో సైతాను విజృంభించి విశ్వాసుల మీద కుట్రలు అధికం చేయవచ్చు. అంత మాత్రాన విశ్వాసి జంకవలసిన అవసరం లేదు. చేతకాని వారు చేయగలిగిందల్లా కుట్రలు చేయడమే! అయితే దేవుడు ఆ కుట్రల్ని భగ్నంచేసి తనదైన పద్ధతిలో తనదైన కాలంలో విశ్వాసిని అత్యున్నత స్థాయికి హెచ్చించి విజయం అనుగ్రహిస్తాడు. ఏ దేశానికి బానిసగా అమ్మబడ్డాడో ఆ దేశానికే ప్రధానమంత్రి అయ్యాడు యోసేపు. విశ్వాసి కూడా ఎక్కడ తృణీకరింపబడ్డాడో అక్కడే జయపతాకం ఎగరేస్తాడు. ఎవరు కుట్ర చేశారో వారే అతని ముందు మోకరిల్లుతారు. కుట్రలతో సాతానుకు తాత్కాలికంగా విజయం లభించినా అంతిమ విజయం మాత్రం దేవునిది, విశ్వాసిదే!! అయితే విశ్వాసంలో స్థిరపడటం, పోరాడటం, సైతానును ఎదిరించడం విశ్వాసుల కర్తవ్యం (1 పేతురు 5:9).

# ప్రభుపదసేవ



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

కరుణామయుడేసుని చెంతజేరి - ముకుళితహస్తములతో - శిరసువంచి
కృతజ్ఞతావందనముసల్పి - దానధర్మములాచరించు - ॥కరములు - కరములు॥
కల్వరి నాధుని ఉచిత రక్షణ సందేశమును - ఉజ్వలప్రేమను -
ఊరూవాడ సంచరించి సావార్త చాటు. ॥చరణములు - చరణములు॥
కటిక పేదనుగాంచి - ఆదరమున - ఆశ్రయమొసంగి - కనికరమున
జాలి చూపెడి - ॥నయనములు - నయనములు॥
కలుషహరుడు - కరుణానిధి - అఘములన్నియు క్షమియించి - రక్షించునని
విశ్వసించి - హ'దయార్పణగావించెడి - ॥హృదయం - హృదయం॥
కర్మపాపములన్నియు కడిగి - పరమార్థమొసగెడు - శ్రీయేసుని కొరకై
ఇల జీవించెడి - ॥కాయం - కాయం॥
కాంతి ప్రకాశిత మహిమా స్వరూపుని - ప్రతి దినం సేవించి - తరతమ భేదములేక
అందరి కొరకై వేడుకొనెడి - ॥ప్రార్ధన - ప్రార్ధన॥

## బిషప్ ఎం.ఎ.పాల్
# ఆత్మీయ పుట్టినరోజు వేడుక

విశాఖపట్నం : బిషప్ ఎం.ఎ.పాల్‌కు కుటుంబీకులు స్థానిక సేవకులు ప్రతియేటా అక్టోబర్ 7వ, తారీఖున ఆయన ఆత్మీయ పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ యేడాదీ ఆ పుట్టినరోజు వేడుకను ఘనంగానే జరిపారు. స్థానిక నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొని వారికి శుభాకాంక్షలు అందించారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, సేవలో మరింత బలంగా వాడబడాలని ఆయనకోసం ప్రార్థించారు. అందుకు సంబంధించిన చిత్రాలే ఇవి..







బిషప్ ఎం.ఎ.పాల్



రెవ.అనిల్ పాల్



రెవ. ప్రిన్స్ సామ్యేల్



రెవ.శామ్యూల్ తాటికొండ



రెవ.సుధాకర్ పాల్



రెవ.ఐజక్


దేవుని వాక్యంలో లోతైన సంగతులను వివరిస్తూ 'క్రైస్తవనాడు'లో వాటిని ప్రచురించేందుకు సహకరిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్ గార్కి, మరియు వారి కుటుంబీకులకు మా కృతజ్ఞతలు - బ్రదర్ వైకెయార్.

'క్రైస్తవనాడు' యాప్
'గూగుల్ ప్లేస్టోర్'లో
ఉచితంగా డౌన్‌లోడ్
చేసుకోగలరు - ఎడిటర్.

దేవుని వాక్య విస్తరణలో 'క్రైస్తవనాడు' దినదినాభివృద్ధి పొందేట్లు ప్రార్థిస్తున్న అందరికి మా కృతజ్ఞతలు

DOWNLOAD FREE !
'CHRISTAVANAADU'
App
@ GOOGLE PlayStore

# ప్రకటన గ్రంథము 15



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

**ప్రశ్న :దానియేలు 9:26 వారముల పిమ్మట ఏమియు లేకుండ అభిషిక్తుడునిర్మూలమగును అని వ్రాయబడినది. దీని అర్థము ఏమిటి ?**

జ: అభిషిక్తుడు నిర్మూలమగుట అనగా యేసుక్రీస్తు సిలువ వేయబడుట అని అర్థము 62 వారముల తరువాత 7 వారములు తరువాత మరియు 62 వారముల తరువాత అని అర్థము. అనగా 69 వారముల తరువాత అని అర్థము. అనగా బిసి444 తరువాత 69 వారములుఅనగా (69×7=483 సంవత్సరముల తరువాత యేసుక్రీస్తు సిలువ వేయబడియున్నాడు అనగా గబ్రియేలు దూత చెప్పిన మాటలు నెరవేరెను.

**ప్రశ్న : దానియేలు 9:26 నందు "వచ్చునట్టి రాజు యొక్క ప్రజలు పవిత్ర పట్టణమును పరిశుద్ధ ఆలయమును నశింపచేయుదురు" అని వ్రాయబడియున్నది. దీని అర్థము ఏమిటి ?**

జ: ఇచ్చట ప్రజలు పరిశుద్ధ పట్టణము పరిశుద్ధ ఆలయమును నశింపచేయుదురు అని వ్రాయబడియున్నది, కనుక పవిత్ర పట్టణమును రాజు కాదు నశింపచేయునది రాజు యొక్క ప్రజలు నశింపచేయుదురు. రోమా ప్రభుత్వము కాలమునందలి ప్రజలు 70ఎడి నందు పవిత్ర పట్టణమును మరియు పరిశుద్ధ ఆలయమును నశింపచేసిరి.

## 6వ అధ్యాయము కొనసాగింపు ధ్యానములు

6వ అధ్యాయము ధ్యానించుటకు ముందు ఒకటి తెలుసుకోవాలి. 6:1 నుండి 20:3 వరకు చెప్పబడిన అనేక సంగతులు శ్రమలు మరియు అనేక మహా శ్రమలు సంభవించునట్టి 7 సంవత్సరములకు చెందినది. అనగా దానియేలు ప్రవక్త ద్వార చెప్పబడిన 70 వారమునకు చెందినది. 4వ అధ్యాయము 1వ వచనము ధ్యానించునపుడు అచ్చట 68 సంఘటనలు వ్రాసియున్నాను. ఇందులో మొదటి 62 సంఘటనలు ఈ 7 సంవత్సరములలో సంభవించునవి.

6:1 నందు మొదటి ముద్రవిప్పబడుట క్రీస్తు విరోధి లేచుటను సూచించుచున్నది (దానియేలు 7:8, 7:23–26, 8:8–10, 8:20–25, 11:35–45, 2థెస్స 2:2–12, ప్రకటన 13:1–18, 17:10–16).

6:1 నందు వింటిని అను పదము చదువుచున్నాము ఈ మాట ప్రకటన గ్రంథములో 33 పర్యాయములు వ్రాయబడినది. మరియు ఇచ్చట వ్రాయబడిన "ఉరుము" అను మాట 10 పర్యాయములు ప్రకటన గ్రంథములో వ్రాయబడినది.

6:1 నందు "రమ్ము" అను మాట 6:1, 6:3, 6:5, 6:7 నందు కలదు. ఈ మాట గుఱ్ఱములపై కూర్చుని యున్న వారితో చెప్పబడినది.

6:2 నందు తెల్లని గుఱ్ఱముపై కూర్చునియున్నవాడు క్రీస్తు విరోధిని సూచించుచున్నడు. 19:11–12 నందు మరియొక వ్యక్తి తెల్లని గుఱ్ఱముపై ఆసీనుడైయున్నవాడు ఘోరమైన కార్యములను భూమిపై జరిగించుచున్నాడు. 19:11–12 నందు ఉన్నట్టి క్రీస్తు ఈ ఘోరకార్యములను అంతము చేయుచున్నాడు. 6:2 నందు చెప్పబడిన తెల్లవి గుఱ్ఱము హబక్కూకు 3:8–9 నందు వ్రాయబడిన గుఱ్ఱము అని కొందరు బోధించుదురు. ఈ గుఱ్ఱము చివరి దినములలో ప్రపంచమందు దేవుని వాక్యము ప్రకటించబడుట మరియు గొప్ప ఉజ్జీవమును సూచించునని వారు భోదించుదురు. కాని హబక్కూకు 3:8–9 నందు వ్రాయబడిన గుఱ్ఱము దేవుడు ఐగుప్తు దాసత్వము నుండి విమోచించి ఇశ్రాయేలు ప్రజలను నడిపించుటను సూచించుచున్నది.

6:2 నందు తెల్లని గుఱ్ఱముపై కూర్చున్న వ్యక్తి "క్రీస్తు విరోధి" అని ఈ క్రింది విషయములు ఋజువు పరుచుగలవు.

1. అతడు ఒక వ్యక్తి అయి యున్నాడు (6:2)
2. ఇతడు తెల్లని గుఱ్ఱముపై క్రీస్తు వలె సవారి చేయుచున్నాడు మరియు తాను క్రీస్తు అని చెప్పుకొనుచున్నాడు. కాని ఇతడు అబద్ధపు క్రీస్తు (6:2 మత్తయి 24:4–5, యోహాను 5:43, దానియేలు 9:27, 11:37)
3. ఇతడు విల్లు (బాణము) పట్టుకొనియున్నాడు 6:2 అనగా లోకమును జయించుకొనవలెనని ఇతడు దురుద్దేశములను కలిగియున్నాడని ఈ విల్లుసూచించుచున్నది (కీర్తన 7:12, 12:2, 37:14, 46:9, 58:7, యిర్మీయా 49:35). కాని నిజమైన క్రీస్తు విల్లు పట్టుకొనక ఖడ్గమును సూచనగా కలిగి యుండును (1:16, 19:15, 19:21)
4. 6:2 నందు క్రీస్తు విరోధి ఒక కిరీటము కలిగి యున్నాడు. సాతానుడు ఇట్లు విరోధికి కిరీటము బైబిలులో ఆధారములు కలవు (8:24,11:38–39, 2థెస్స 2:8–12, ప్రకటన 3:2–4).
5. 6:2 నందు క్రీస్తు విరోధి జయించుచు జయించుటకు బయలుదేరెను

అని చదువుచున్నాము. ఇట్లు మొదటి 3 1/2 సంవత్సరములు ఆయన జయించును అని లేఖనములు తెలియచేయుచున్నవి (దానియేలు 7:7–8, 20:21, 23:24, 8:23–25, 9:27, 11:36–45, ప్రకటన 6:1). అనగా మొదటి 3 1/2 సంవత్సరములలో ముందు రానున్న రోమా మహా సామ్రాజ్యమునందలి 10 రాజ్యములపై ఆయన అధికారము పొందుకొనును. మొదటిగా ఆయన అందలి 3 రాజ్యములను పడద్రోయును. తరువాత మొదటి 3 1/2 సంవత్సరములు ముగుయు వరకు ఈ పది మంది రాజులు కూడ అతనితో కలసి యుద్ధము చేయుదమని అతనికి లోబడుదురు. ఆ తరువాత ఇతడు ఆ పది రాజ్యములపై చివరి 31/2 సంవత్సరములు ప్రభుత్వము చేయుచు హార్మెగిద్దోను యొద్ద క్రీస్తునకు విరోధముగా యుద్ధము చేయును (ప్రకటన 13:1–5, 17:8–17, 19:11–21).

6. 6:2 నందు చెప్పబడిన క్రీస్తు విరోధి ద్వార యుద్ధములు కరువులు, తెగులు, మరణము మరియు నరకము ఇతని వలననే సంభవించును. ఈ సంభవము రెండవ ముద్ర, మూడవ ముద్ర మరియు నాలుగవ ముద్ర విప్పబడునపుడు సంభవించుట చదువగలము (6:3–8).
7. మొదటి 31/2 సంవత్సరములు కీడులకు ముందు ఇట్లు క్రీస్తు విరోధి వచ్చునని దానియేలు గ్రంథములో ప్రవచనములు వ్రాయబడినవి (దానియేలు 7:23–24, 8:23–25, 9:27, 11:36–45). ఇట్లు దానియేలు గ్రంథములో వ్రాయబడినట్లు ప్రవచనములను బట్టి ఈ క్రీస్తు విరోధి ఎంత మట్టుకు జయించును (బి) ఎన్ని రాజ్యములను జయించును (సి) క్రీస్తు విరోధి గుర్తింపులు (డి) అతడు అధికారము పొందుకొనునట్టి వివరములు మొదలగునవి తెలుసుకొనుచున్నాము. కనుక దానియేలు ప్రవచనములు మరియు ప్రకటన 6:1–2, 13:1–18, 14:9–11, 16:13–16, 17:1–17, 19:19–20) భాగములను పరిశీలించినపుడు ఈ క్రీస్తు విరోధి యొక్క పూర్తి వివరములను పొందుకోగలము. కనుక దానియేలు గ్రంథమునందు వ్రాయబడిన ప్రవచనముల ఆధారముగా ప్రకటన 6:1–2 నందు తెల్లని గుఱ్ఱముపై కూర్చున్న వ్యక్తి "క్రీస్తు విరోధి" అని చెప్పగలము.

6:1 నందు గొఱ్ఱెపిల్ల మొదటి ముద్ర విప్పినట్లు చదువుచున్నాము. కాని ఈ గొఱ్ఱెపిల్ల దేవుని కుడి చేతి నుండి పొందుకొనిన ఈ గ్రంథము యొక్క 7 ముద్రలను కూడ ఆయనే విప్పియున్నాడు (5:7, 6:1–17, 8:1) మరియు ఈ ముద్రలు విప్పునపుడు ఆ ముద్రలలో గుప్తమైయున్నవి సంభవించుట ఈ లేఖనములలో చదువుచున్నాము కనుక ఇట్లు ఏడు ముద్రలు విప్పిన తరువాత గొఱ్ఱెపిల్ల (యేసు) తెరువబడిన గ్రంథమును భుజించవలెనని శిష్యుడైన యోహానునకు ఇచ్చెను. అనగా ఈ గ్రంథమునందలి మర్మములను అతనికి బయలుపరచెను (10:1–11).

6:3–4 వచనములలో గొఱ్ఱెపిల్ల రెండవ ముద్ర విప్పుట చూచు చున్నాము. అప్పుడు క్రీస్తు విరోధి వలన భూమిపై యుద్ధములు సంభవించును (దానియేలు 7:23–24, 8:9, 23, మత్తయి 24:6–7). ఎఱ్ఱవి గుఱ్ఱము యుద్ధములను సూచించును. ఇది మూడు ఖండముల మధ్య క్రీస్తు విరోధి ద్వార కలుగు రెండవ యుద్ధము యొక్క ఫలితము. ఈ మూడు ఖండముల మధ్య జరుగు మొదటి యుద్ధము యొక్క ఫలితము. ఈ మూడు ఖండముల మధ్య జరుగు మొదటి యుద్ధము యొక్క ఫలితముగా 10 రాజ్యములు ఏర్పడును. ఈ పది రాజ్యములలో నుండి క్రీస్తు విరోధి మొదటి యుద్ధము యొక్క ఫలితముగా బయలుదేరును (దానియేలు 7:7–8, 23–24).

6:5–6 వచనములలో మూడవ ముద్ర విప్పబడునపుడు కరువు సంభవించును. (మత్తయి 24:7) అనగా ఇది మొదటి రెండు ముద్రలు విప్పబడుటచే కలుగు ఫలితము. నల్లని గుఱ్ఱము కరువును సూచించును (విలాప 4:4–8). ఇతడు త్రాసు పట్టుకొని తూకము చేసి ఆహారము ఇచ్చుట కరువును సూచించుచున్నది (యెహెజ్కేలు 4:10–17).

6:6 నందు నూనెయు, ద్రాక్షరసము పాడు చేయవద్దని చదువుచున్నాము. అనగా అచ్చట ఒలీవ నూనె ఇచ్చునట్టి ఒలీవ చెట్లు మరియు ద్రాక్షరసమునిచ్చు ద్రాక్షతోటలు అచ్చట ప్రయాసము లేకుండ పండించవచ్చును కనుక వాటిని పాడు చేయకూడదు.

6:7–8 వచనములలో నాల్గవ ముద్ర విప్పబడుట చదువుచున్నాము. అనగా మొదటి మూడు ముద్రలు విప్పబడుటచే అనేకులు మృత్యువునకు గురి అయ్యారు మరియు పాతాళము వారిని వెంబడించెను (మత్తయి 24:6–7) ఈ నాలుగవ గుఱ్ఱముపై కూర్చొనియున్నవాని పేరు వ్రాయబడుట గమనార్హము. అనగా అతని పేరు మృత్యువు.పాతాళము వారిని వెండించెను కనుక ఈ గుఱ్ఱముపై కూర్చొనియున్నవాని పేరు మృత్యువు మరియు అయిదవ గుఱ్ఱముపై పాతాళము అనువాడు కూర్చొని వెంబడించుచున్నాడు. ఇట్లు నాల్గవ ముద్రలో నాల్గవ ముద్రలో రెండు గుఱ్ఱములు కలవు. ప్రారంభములో మొదటి మూడు గుఱ్ఱములు బయలు దేరునపుడు ఆనాటి ప్రజలు వారు మరణమునకు తరువాత పాతాళము (నరకము) నకు గురి కావలసివచ్చునని ప్రజలకు తెలియదు. నాల్గవ ముద్ర విప్పబడినపుడు పాండుర వర్ణము గల గుఱ్ఱముపై కూర్చున్న వానికి భూమి యొక్క నాలుగవ భాగముపైన అధికారము ఇయ్యబడెను అని చదువుచున్నాము (6:8) దీనిని బటిట శ్రమలు సర్వ భూమి అంతటిపై ఉండదు అని గ్రహించగలము. శ్రమలు భూమి అంతట ఉండదు అను సత్యము ఈ క్రింది విషయములు ఋజువు పరచగలవు.

1. క్రీస్తు విరోధి మొదటి ముద్రలో ఉన్నాడు ఖడ్గము రెండవ ముద్రలో ఉన్నది కరువు మూడవ ముద్రలో ఉన్నది మరణము నాలుగవ ముద్రలో ఉన్నది. ఈ నాలుగు ముద్రల యొక్క ఫలితము 6:8 లో చదువగలము. అనగా క్రీస్తు విరోధికి ఖడ్గము వలనను కరువు వలనను మరణము వలనను తెగులు వలనను మరియు కృూరమృగముల వలన భూనివాసులను చంపుటకు భూమి యొక్క నాలుగవ భాగముపైన మాత్రము అధికారమియ్యబడినదని 6:8 లో చదువుచున్నాము.
2. పరిశుద్ధులు హతసాక్షులుగా చంపబడుట అయిదవ ముద్రలో చదువగలము (5:9–11) కాని ఇది ఆనాడు ఉండునట్టి రోమా మహా సామ్రాజ్యమునకు మాత్రము ముఖ్యముగా పరిమితమగును. ఆనాటి రోమా మహా సామ్రాజ్యము 10 రాజ్యముల కలయికయైయున్నది. ఈ పది రాజ్యములపై మహా వేశ్య (అనగా పాపమును ప్రోత్సహించు మతము) అధికారము పొందుకొని యుండెను (ప్రకటన 17). కనుక ఆనాటి శ్రమలు ముఖ్యము ముందు రానున్న రోమా సామ్రాజ్యమునకు మాత్రమే పరిమితమై యుండెను.

(16వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)

# LIVING WORD Theological College

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

**Offers**

**Bachelor of Theology**
**2 Years Residential Course**

**Qualifications**

**Born Again & Inter Pass**

**Contact for**

**Application & Prospectus**

**# 101, YMCA Complex,**
**Sarojini Devi Road,**
**Secunderabad - 500 003**
**Ph : 040 27804433**
**njmoffice@gmail.com**

**Director : Rev.Dr.Dhanraj Kota**
**9849272313**

PARTNERING WITH YOU IN PURSUING YOUR CALL





They shall become one flesh

# Christian Marriage Bureau

a part of

**SAM KUMAR INTERNATIONAL MINISTRIES**

CHRISTIAN MARRIAGE BUREAU · SAM KUMAR INTERNATIONAL MINISTRIES

## క్రైస్తవ వివాహ సంబంధాల పరిచయం

మీ ముద్దుల కుమార్తెను అపురూపముగా చూసే వరునికొరకు వెతుకుతున్నారా?
మీ ఇంటి పేరు నిలిపే మీ కుమారునికి అనువైన వధువు కోసం వెతుకుతున్నారా?

అయితే మమ్ములను సంప్రదించండి.

దేవుని పరిచర్యలో భాగముగా వందలాది వివాహము చేసి అనేక కుటుంబాలను కట్టి అనేకమందికి ఆశీర్వాదకారణముగా నిలిచి అలుపెరుగని దైవ పరిచర్య చేయుచున్న బిషప్ శామ్‌కుమార్ గారి పరిచర్యలో దిగ్విజయముగా నడుచుచున్న ఈ మ్యారేజ్ బ్యూరోను సంప్రదించండి.

మీ కుటుంబానికి అన్ని విధములా సరిపడ్డ వధువు/వరుల కోసం ప్రార్థిస్తాము. ప్రయత్నిస్తాము.

మా ప్రత్యేకతలు :

- ✦ మీ పిల్లల విషయములు, మీ విషయములు గోప్యముగా ఉంచబడును.
- ✦ ప్రార్థనా పూర్వకంగా తక్కువ కాలవ్యవధిలో మంచి సంబంధాలను పరిచయం చేయబడును.
- ✦ మీ పిల్లల జీవితము కొరకు దైవజనులు మరియు ప్రార్థనా గోపురం వారు ప్రార్థించెదరు.
- ✦ విదేశాలలో ఉన్న వారికి కూడా మంచి సంబంధములు పరిచయం చేయుట మా ప్రత్యేకత

పెళ్ళికి సిద్ధమైన మీ కుమారుని/కుమార్తె
వివరములు మరియు 3 ఫోటోలను వెంటనే
మా మ్యారేజ్ బ్యూరో నెంబర్ 95 81 41 31 15 కు
Whatsapp చేయండి.



SAMKUMAR INTERNATIONAL MINISTRIES

www.samkumar.org.in



*Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4*

# NGO CONSULTENCY

Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Advt.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com

PRAISE THE LORD
Cell: 9494026841



# Raj 'n' Raj's Charitable Trust

**Regd. No. : 297/2016**

## రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్

రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్ధిల్లుతూనే ఉంది. అలా వర్ధిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే..

- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

*Website :* rajnrajscharitabletrust.weebly.com
*Email :* rajnrajscharitabletrust@gmail.com

## బెతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులైన పాస్టర్ పరమానందం గారు విశాఖలో నిర్వహించిన

# విమోచన పండుగలు వివరాలు నవంబరులో


పాస్టర్ పరమానందం


డా.ఎలీషా ఆనంద్


డా.శామ్ ఆనంద్



# గాడిద

నజరేతు ఊరి వెలుపల ఒక బాలుడు తన తండ్రితో నివసిస్తున్నాడు. ఆ అబ్బాయి పేరు ఏనోషు. వారికి నాలుగు గాడిదలు ఉన్నాయి. వాటిలో మూడు గాడిదలు బలమైనవి. నాల్గవ గాడిద వాటికంటే చిన్న సైజులో ఉండేది. ఏనోషుకు చిన్న గాడిద అంటే ఎంతో ఇష్టము. తండ్రీ కొడుకులు ఇద్దరూ ఆ గాడిదలను అడవికి తీసుకెళ్లి అడవిలో కట్టెలను కొట్టి వాటిపై వేసి తీసుకొని వచ్చి నజరేతు మార్కెట్‌లో అమ్మేవారు. ఏనోషు తన గాడిదపై తక్కువ కట్టెలు వేసేవాడు.


**డా.పి.బి.మనోహర్**
తెనాలి

ఒకరోజు ఏనోషు తండ్రికి అప్పు ఇచ్చిన నతానియేలు వచ్చి తాను అప్పు ఇచ్చిన వెండి నాణెమును తిరిగి ఇవ్వమని కోరాడు. ఏనోషు తండ్రి 'ఏనోషూ! నతానియేలు నాకు ఇచ్చిన వెండి నాణెమును తిరిగి ఇమ్మని అడుగుతున్నాడు. ఈ చిన్న గాడిదను అమ్మక తప్పదు. నీవు బజారుకు దానిని తీసుకొని వెళ్లి ఒక వెండి నాణెముకు అమ్మి దానిని నతానియేలుకు ఇచ్చేయి' అన్నాడు. ఆ రాత్రంతా ఏనోషు చాలా బాధపడ్డాడు.

గాడిదతో 'నీవు దు:ఖపడవద్దు మాకు గత్యంతరము లేక అమ్ముతున్నాము. కాని నిన్ను మంచి వ్యక్తికే అమ్ముతాను' అన్నాడు. ఉదయమే ఏనోషు సంతకు తన గాడిదను తీసుకొని వెళ్లాడు. సంతలో ఆ గాడిదను కొనుటకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు ఒక వ్యక్తి వచ్చి 'నేను రెండు వెండి నాణెములు ఇస్తాను. దీనిని నాకు అమ్ముతావా?' అని అడిగాడు. ఏనోషు సంతోషముగా సమ్మతించాడు. 'అయితే మా ఇంటికి దీనిని తీసుకొని రా' అన్నాడు. ఏనోషు అతని వెంట అతని ఇంటికి వెళ్లాడు.

అతని ఇంటి ముందు అనేక చర్మములు వ్రేలాడ తీయబడి ఉన్నవి. 'ఇన్ని చర్మములు ఉన్నవి ఏమిటి? అని ఏనోషు అతనిని అడిగాడు. అందుకు అతడు 'నేను చేసేది చర్మముల వ్యాపారం. ఈ గాడిద చర్మము తీసి అమ్మితే నాకు మూడు వెండి నాణెములు వస్తాయి' అని అన్నాడు.

ఏనోషుకు చాలా దు:ఖము కలిగింది. 'నేను నీకు అమ్మను' అని ఆ గాడిదను తీసుకొని మరలా సంతకు వచ్చాడు. అంతలో ఒకాయన వచ్చాడు. 'నేను నా భార్య బెత్లెహేము వెళ్తున్నాము. నా భార్య ఎక్కుటకు నెమ్మదిగా నడిచే గాడిద కోసము చూస్తున్నాము. ఎందుకంటే ఆమె నిండు చూలాలు. ఈ గాడిద ఐతే బాగుంటుంది' అన్నాడు. ఏనోషు సంతోషంగా తన గాడిదకు కట్టిన త్రాడును అతని చేతిలో పెట్టాడు. ఆ వ్యక్తి 3 వెండి నాణెములను ఏనోషు చేతిలో పెట్టాడు.

ఏనోషు ఈ గాడిద నాకెంతో ఇష్టము. మీరు జాగ్రత్తగా చూసుకోండి. మా నాన్న ఒక వెండి నాణెము వస్తే చాలు అన్నాడు. మీరు చాలా దూరము ప్రయాణిస్తున్నారు. మీకు డబ్బు అవసరము కావచ్చు అంటూ రెండు నాణెములు అతనికి తిరిగి ఇచ్చేసాడు.

# తెలుసుకుందాం!

### ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ పుట్టిన పద్దెనిమిది వారాల తరవాత చిన్న పిల్లలకు వేలి ముద్రలు ఏర్పడతాయి.

❖ సంవత్సరానికి నలభై వేల స్కూలు బస్సులు తయారవుతున్నాయి.

❖ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ చూపుడు వేలు ఎనిమిది అడుగులు ఉంటుంది.

❖ మనుషులకు ఎడమ చేతివాటం ఉన్నట్టే... పిల్లులకూ ఉంటుంది. అవి దేనికైనా ఎడమకాలునే ఉపయోగిస్తాయి.


❖ టైగర్ షార్క్ పిల్లలు తల్లి కడుపులో ఉన్నప్పుడు ఒకదానితో ఒకటి పోట్లాడుతాయి. ఆ కొట్లాటలో ప్రాణాలు నిలుపుకున్నవే బతికి బయటపడతాయి.

❖ అమెరికాలో ప్రతి సంవత్సరం 30 మిలియన్ల ప్రజలు ఏదో ఒక 'ఫ్లూ' బారిన పడుతున్నారని అంచనా.

❖ చీమలు తొంభై రోజులు బతుకుతాయి.



❖ 107.6 డిగ్రీల జ్వరం వస్తే మెదడు చిట్లిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



❖ కనుగుడ్డు ఒక ఔన్స్ బరువుంటుంది

❖ 1967 సవంత్సరంలో మొదటి సారి గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతం అయింది. ఈ ఆపరేషన్ దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో జరిగింది.

❖ ఒలింపిక్ టార్చ్ మూడు పౌన్ల బరువు ఉంటుంది.


కరాటే అనే పదానికి అర్థం 'నిరాయుధుడు'

❖ పక్షుల కళ్లు వాటి తలలో యాభై శాతం భాగాన్ని ఆక్రమిస్తాయి. అదే మనకైతే కేవలం ఐదు శాతమే.

❖ ప్రపంచ వ్యాప్తంగా సింకుల్లో, బాత్‌రూమ్‌లో శబ్దం లేకుండా కారిపోయే నీరు (సరిగ్గా బంద్ చేయనప్పుడు కారిపోయే నీరు) రోజుకు 200 గ్యాలన్లు ఉంటుంది.


❖ మొదటి ఎలిజబెత్ రాణికి ఉన్న ఒక విచిత్రమైన వ్యాధి వలన ఆమె రోజాపూలను చూచినప్పుడు తెగ భయపడేదట.

❖ పదమూడో శతాబ్దం వరకు యుక్త వయసులో ఉన్న వారందరినీ 'girl' అనే పిలిచేవారట. అది ఆడయినా, మగ అయినా.

❖ కళ్లు కనిపించని ఊసరవెల్లి సైతం తను ఉన్న ప్రదేశానికి అనుగుణంగా రంగులు మార్చేయగలదు.

❖ మామూలుగా పడుకునే కంటే టివీ చూస్తూ పడుకున్నప్పుడు శరీరంలో అధిక క్యాలరీల శక్తి ఖర్చవుతుందట.

పురుషుల జీవితకాలంలో ఐదు నెలలు గడ్డం గీసు కోవటానికే సరిపోతుందట!





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.